

హైదరాబాద్ వార్త

# 'ఉన్నతం'గా దోచేస్తున్నారు!

- వాణిజ్య పన్నులశాఖలో అవినీతి
- షోకాజ్ నోటీసుల జారీతో సెటిల్‌మెంట్లు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- అక్రమార్కులకు ఉన్నతాధికారుల అండదండలు



**హైదరాబాద్, జూలై 21,ప్రభాతవార్త:** వ్యాపారుల క్రయ విక్రయాలపై కట్టుదిట్టమైన నిఘా ఉంచి వారి ద్వారా జరిగే వ్యాపారులకు ప్రభుత్వం నిర్దేశించిన పన్నును వసూలు చేయాల్సిన వాణిజ్య పన్నులశాఖలోని కొందరు అధికారులే దానికి అడ్డుపడుతున్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. వాణిజ్య పన్ను చట్టాలను ఆసరాగా తీసుకొని వ్యాపారులకు ముందుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి అనంతరం సెటిల్‌మెంట్లు చేసుకుంటున్నారు. దీంతో గ్రేటర్ పరిధిలోని ఏడు డివిజన్లలో ప్రభుత్వ ఆదాయానికి పను ్నల రూపంలో రావాల్సిన కోట్లాది రూపాయులు అక్రమార్కుల జేబుల్లోకి చేరుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్‌గా పని చేస్తోన్న సుధా ఒకంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ.8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్ లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రైడ్స్ చేసి టాక్స్ ఆఫీసర్ సుధాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం గగన్ విహార్లో తనిఖీలు చేసి నిందితురాలు సుధాపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

అలాగే కొద్దిరోజుల క్రితం వాణిజ్య పన్నులశాఖ అధికారులు పంజాగుట్ట డివిజన్ సోమాజిగూడ సర్కిల్‌లోని ఓప్రముఖ బంగారు నగల దుకాణానికి సంబంధించిన వ్యాపార లావాదేవీలపై ఆడిట్ నిర్వహించారు. ఈసందర్భంగా 20కోట్లకుపైగా పన్ను చెల్లించాల్సి ఉంటుందని తేల్చగా సదరు వ్యాపారి తన పలుకుబడిని ఉపయోగించి ఉన్నతాధికారులతో ఒప్పందం చేసుకుని కేవలం రూ.4.కోట్లు మాత్రమే చెల్లించినట్లు సమాచారం. ఇందుకు కొందరు అధికారులు పెద్దఎత్తును ముడుపులు అప్పజెప్పినట్లు తెలుస్తుంది. అలాగే అబిడ్స్ డివిజన్, బషీరాబాద్ సర్కిల్ పరిధిలోని ఓభవన నిర్మాణ సంస్థకు సంబంధించిన ఆడిట్ నిర్వహించిన సర్కిల్ అధికారులు పన్ను చెల్లిం చాలని ఆదేశిస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అయితే సదరు సంస్థ యజమాని కేంద్ర కార్యాలయంలోని ఓఅధికారిని కలిసి సెటిల్‌మెంట్ చేయాలని కోరగా ఈవిషయంలో ఉన్నతాధికారు లు జోక్యం చేసుకోవడంతో సెటిల్‌మెంట్ అయిన ట్లు తెలుస్తుంది. కేవలం ఈడివిజన్లలోనే కాకుండా గ్రేటర్ పరిధిలోని చార్మినార్, బేగంపేట్, సరూర్ నగర్, సికి ంద్రాబాద్‌తో పాటు హైదరాబాద్ రూర ల్ ప్రాంతాల్లోనూ అధికారుల అక్రమాల కారణంగా ప్రభుత్వ ఆదాయానికి రూ.కోట్లలో గండి పడుతుంది.

**నిబంధనలకు నీళ్లు..**

ప్రభుత్వ అధికారులు తాము పనిచేస్తున్న శాఖపరమైన నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాల్సి ఉటుంది. అయితే వాణిజ్య పన్నులశాఖ సిబ్బంది మాత్రం నిబంధనలు పట్టించుకోవడం లేదు. రూల్స్‌కు విరుద్దంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వ్యాపార సంస్థలు,షాప్‌లపై తనిఖీలు నిర్వహించే అధికారులు వ్యాపార లావాదేవీల సమాచారం నిమిత్తం 304 నోటీసులు జారీ చేస్తారు. ఇందులో సేల్స్,కొనుగోలు బిల్లులు, స్టాక్‌తో పాటు లాభనష్టాలకు సంబంధించిన వివరాలు అందజేయాలని సూచిస్తారు. సదరు వ్యాపారి అకౌంట్స్ వివరాలు అందజేయ కపోతే మూడు సార్లు 310 నోటీసులు జారీ చేయాలని నిబంధనలు పేర్కొంటున్నాయి. అయితే అధికారులు అందుకు విరుద్దంగా 305 ఏచట్టంద్వారా షోకాజ్ నోటీసులు జారీ చేసి భారీ మొత్తంలో పన్నులు చెల్లించాల్సి ఉంటుందని వ్యాపారులను బెదిరిస్తున్నారు. సదరు వ్యాపారి నేరుగా కార్యాలయానికి పిలుపించుకుని అతడితో బేరం కుదిరాక రూ.కోట్లలో ఉన్నమొత్తాన్ని రూ. లక్షలకు తగ్గించి ఆర్డర్ ఇస్తున్నారు. దీనిపై ఉన్న తాధికారులకు పూర్తి సమాచారం ఉన్నా వారికి అందాల్సిన వాటా అందుతుండటంతో వారుచూ సిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న అరోపణలు వినిపిస్తున్నాయి.





## వైభవంగా మహంకాళీ అమ్మవారి

# ఘటాల ఊరేగింపు

**-రహదారులలో నిలబడి అమ్మ వారి ఘటాల ఊరేగింపును తిలకించిన భక్తులు**





**చార్మినార్,జూలై 21 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలో సోమవారం రాత్రి భారీ పోలీస్ బందోబస్తు మధ్య శ్రీ మహంకాళీ అమ్మ వారి ఘటాల ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది.పాతనగరంలో జరిగిన అమ్మ వారి ఘటాల ఊరేగింపు సందర్భంగా దక్షిణ మండలం పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.పాతబస్తీతో పాటు జంట నగరాలలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఊరేగింపును తిలకించటానికిరావటంతో ప్రధాన రహదారులు కిక్కిరిసి పోయాయి. ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక నుంచి ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ జి.రాఘవేం దర్‌తో పాటు పలువురు అమ్మ వారి ఘటాల ఊరేగింపుకు స్వాగతం పలికారు.నగర పోలీస్ కమి షనర్ సి.వి.ఆనంద్ సోమవారం సాయంత్రం శ్రీ అక్కన్న మాదన్న దేవాల యంలో పూజలు నిర్వహించిన అనంత రం జెండా ఊపి ఘటం ఊరేగింపును ప్రారంభించారు.లాల్‌దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళీ ఆలయం,శ్రీ అక్కన్న మాదన్న మహంకాళీ మందిరం,శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం.దూద్‌బౌలిలోని ఉందా బజార్ శ్రీ పైనీరు ముతా ్యలమ్మ దేవాలయం, కసారట్ట శ్రీ నల్ల పోచమ్మ మందిరం,మీరాలం మండి శ్రీ మ హంకాళేశ్వర మందిరం, సుల్తాన్ షాహి శ్రీ జగదాంబ దేవాలయంతో పాటు పాత నగరం లోని పలు ప్రాంతాల దేవాలయాలకు చెందిన అమ ్మ వారి ఘటాలు ఊరేగింపు చార్మినార్ వద్ద కలిసాయి.చార్మినార్ పరిసర ప్రాంతాలు భక్తుల రద్దీతో కనిపించాయి. కాగా చార్మినార్, గుల్జారాహౌస్,మదీనా ప్రాంతాలు మీదు గా నయాపూలోని శ్రీ మహంకాళీ అమ్మ వారి దేవాలయానికి అమ్మ వారి ఘటాల ఊరేగింపు చేరుకుంది.పూజలు నిర్వహిం చిన అనంతరం తొట్టెలను సమర్పించారు.మీరాలం మండి శ్రీ మహంకాళేశ్వర మందిరం కమిటిఅధ్యక్షులు గాజుల అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన అమ్మ వారి ఘటం ఊరేగింపు ఎంతగానో ఆకట్టుకుంది.పలు రకాల అమ్మవారి వేషధారణాలను భక్తులు ఎంతో ఆసక్తితో తిలకించారు.వాటర్ వర్ ్క్స శాఖ అధ్వర్యంలో పలు ప్రధాన రహదారులలో టెంట్‌లను ఏర్పాటు చేసి వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

## ఆసిఫ్‌నగర్‌లో యువకుడి హత్య

**మెహిదీపట్నం, జులై 21, ప్రభాతవార్త :** ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిషన్ నగర్ లో అతి దారుణంగా కత్తితో పొడిచి, బండ రాయితో మోది హత్య చేసిన సంఘటన ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ ఆనంద్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... ఆసిఫ్ నగర్ సయ్యద్ అలీ గూడా ప్రాంతానికి చెందిన మహమ్మద్ మిస్కిన్ కుమారుడు మహమ్మద్ కబూల అలియాస్ అడ్డు ఖాన్(27) సోఫా మేకర్. అయితే ఆదివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో కిషన్ నగర్ గల్లీలో షేక్ ఖబుల తన స్నేహితుడితో కలిసి మద్యం సేవిస్తున్న సమయంలో కొంతమంది యువకులు వచ్చి గొడవపడి కత్తితో పోట్లు పొడిచి, చివరికి బండరాయితో మోది హత్య చేసి పరారయ్యారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే హత్య చేసిన నిందితులను పోలీసులు పట్టుకొని విచారిస్తున్నట్లు సమాచారం.



మృతుడు మహమ్మద్ కబూల

## లారీని ఢీకొని యువకుడు మృతి

**అత్తాపూర్ జూలై21,ప్రభాతవార్త :** లారీని ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన రాజేంద్ర నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం....ఉప్పర్‌పల్లి పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్ 218 వద్ద అగి ఉన్న లారీని వేనక నుండి బైక్ ఢీకొట్టింది.దీంతో యువకుడు తరుణ్ 23 అక్కడికక్కడే మృతి చెందాడు.మితిమీరిన వేగంతో రోడ్డుపై నిలబడి ఉన్న లారీని ఢీకొట్టడంతోనే స్పాట్‌లో ప్రాణాలు కొల్పోయినట్లు తెలిపారు.ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బోనాల ఉత్సవాల్లో రెచ్చిపోయిన యువకులు

**-ఎస్సైతో పాటు కానిస్టేబుల్‌పై దాడి**

**నాచారం, జులై 21 ప్రభాతవార్త :** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతాపూర్‌లో బోనాల ఉత్స వాల్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సైతో పాటు మరో ఇద్దరి కానిస్టేబుళ్లపై యువకులు ధాడి చేశారు. వివరాలిలా ఉన్నాయి. రామంతాపూర్ భరత్‌నగర్‌లో సోమవారం సాయంత్రం క్రిష్ణ డైమండ్ అనే వ్యక్తి బోనాల ఉత్సవాల సందర్భంగా పలహారం బండి ఊరేగింపు నిర్వహిస్తున్నాడు. ఇందులో బాగంగా ఉత్స వాల్లో ఎస్సై.టి.మధు విధులు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో ఓ వోక్స్‌వ్యాగన్ కారు వేగంగా వెళ్లుతుండగా ఎస్సై కారును ఆపాడు. దీంతో వారు కారును అక్కడే వదిలి వెళ్లిపోయారు. కొద్ది సేపటి అనంతరం 8 నుంచి 9 మంది వరకు ఎస్సై వద్దకు వచ్చారు. అందులో నుంచి ఓ వ్యక్తి ఎస్సై కాలర్ పట్టుకొని తాను పాత నేరస్తుడనని తమ కారునే ఆపుతారా అంటు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాలర్ పట్టుకున్నాడు. ఇంతలో అక్కడే ఉన్న కానిస్టేబుల్లు లఖన్, సురేష్‌లు వారిని అడ్డుకునే ప్రయత్నం చేసినా వారు పట్టించుకోకుండా ఎస్సై, కానిస్టేబుల్స్‌పై కర్రలు, చేతులతో దాడి చేశారు. ఈ దాడి చేసిన రామంతాపూర్‌కు చెందిన లక్ష్మణ్, సాయి, అనిల్ తధితరులను పోలీసులు అదుపులోకి తీసుకుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నవరసభరితం అనుష్క భరతనాట్య ఆరంగేట్రం



**రవీంద్రభారతి, జూలై 21 ప్రభాతవార్త :** అభినేత్రి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సంస్థ ప్రఖ్యాత నాట్యగురువు ఆచార్య ప్రమోద్‌రెడ్డి శిష్యురాలు, చెరుకు గోవర్ధన్‌రెడ్డి, అంజలిల కుమార్తె చెరుకు అనుష్క తన భరతనాట్య ఆరంగేట్రంలోని పరిణతి చెందిన కళాకారిణికి ధీటుగా నవరసభరితం, నేత్రపర్వంగా నాట్యప్రదర్శన కావించి ప్రతిభను చాటుకుందని తెలంగాణ రాష్ట్ర ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ప్రొవిజనింగ్ అండ్ లాజిస్టిక్స్) ఎం.రమేష్ ఐపిఎస్ ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ఎం.రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాల్యం నుండే భారతీయ శాస్త్రీయ నృత్యాలపట్ల ఆసక్తి మక్కువతో గురు ప్రమోద్‌రెడ్డి మార్గదర్శకత్వంలో భరతనాట్యంలోని అన్ని మెళకువలను సంపూర్ణంగా అభ్యసించి, నేడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తూ తన అద్భుత నాట్య ప్రావీణ్యతను ప్రదర్శించింది. అనుష్క తన భరతనాట్య ఆరంగేట్రంను ముందుగా అమృతవర్షిణిరాగం ఆదితాళంలో పుష్పాంజలి అంశంతో ప్రారంభించి తదుపరి ఆనందనర్తన గణపతిం, ప్రదోష సమయది, వర్ణం, కంజదలాయతాక్షి, తిల్లానా అంశాలను శృతిలయబద్ధంగా అద్భుత హావభావాలతో నర్తించి ఆహుతుల హర్షద్వానాల మధ్య ప్రశంసలందుకుని తన్మయుల్ని చేయగా గురు ప్రమోద్‌రెడ్డి నట్టువాంగం, కొరియోగ్రఫీ; శ్వేతాప్రసాద్ గాత్రం; రేణుకా ప్రసాద్ మృదంగం; కె.ఎల్.ఎన్.మూర్తి వయోలిన్; ఉమావెంకటేశ్వర్లు వేణువులతో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు.

## రాజేంద్రనగర్‌లో దంచికొట్టిన వాన

**-ఆరాంఘర్‌లో స్తంభించిన ట్రాఫిక్**

**-దేవాలయలంలోకి చేరిన డ్రైనేజీ నీరు -పట్టించుకోని అధికారులు**



ఆరాంఘర్ ట్రాఫిక్ జాం



ఆలయంలోకి చేరిన నీరు

**అత్తాపూర్ జూలై21,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ పరిధిలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడి వర్షం దంచికొట్టింది. మండల పరిధిలోని శివరంపల్లి, ఆరంఘర్, కాటేదాన్ తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది.వర్షంపు నీరు రోడ్లపైకి చేరడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది.వాహనదారులు,వ్యాపారస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**దేవాలయంలోకి చేరిన డ్రైనేజీ నీరు**

సర్కిల్ పరిధిలో డ్రైనేజీ నీరు పొంగిపోర్లుతున్న అధికారులు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైయ్యారు.పలుమార్లు స్థానికులు అధికారులకు డ్రైనేజీ సమస్యపై ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.సోమవారం రాజేంద్ర నగర్‌లో కురిసిన భారీ వర్షానికి డ్రైనేజీ నీరు పొంగి నేతాజీ నగర్‌లో శ్రీ బంగారు పోచమ్మ శ్రీ అభయాంజనేయ హనుమాన్ దేవాలయంలోకి నీరు చేరాయి.దీంతో ఆలయ కమిటీ సభ్యులు డ్రైనేజీ నీటిని బయటకు ఎత్తిపోశారు.డ్రైనేజీల క్లినింగ్‌ను అధికారులు పట్టించుకోకపోవడంతోనే పొంగిపోర్లుతున్నాయని పలువురు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు డ్రైనేజీ క్లినింగ్ చేపట్టాలని కోరారు.

# 25నుంచి రేషన్‌కార్డుల పంపిణీ

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

**హైదరాబాద్,జూలై 21,ప్రభాతవార్త:** ఈనెల 25నుంచి ఆగస్టు 10వరకు రేషన్‌కార్డుల పంపిణీ జరపనున్నట్లు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తలెఇపారు. ఈమేరకు సోమవారం వర్షాకాలం నేపథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ హరిచందన ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లో వర్షాలు, రేషన్‌కార్డుల పంపిణీ, మెడికల్ క్యాంపులు వంటి అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా సీఎం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి ఒక నోడల్ అధికారి అలాగే మండలాలకు కూడా ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. ఈనెల 25 నుండి ఆగస్టు 10 వరకు చేపట్టే కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ను సిద్ధం చేయాలని ఆమె సూచించారు. మండలాల వారీగా మెడికల్ క్యాంపులు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అలాగే హైదరాబాదులో వర్షాలు పడే ముందస్తు సమాచారాన్ని సేకరించి నగర ప్రజలను ముఖ్యాంగా లోతట్టు ప్రాంత ప్రజలను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్షాలు, వ్యవసాయ పనులు, సీజనల్ వ్యాధులు, నీటి పారుదల శాఖ ల అంశాలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్గ, సహచర మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులకు ఆలు అంశాలపై దిశా నిర్దేశం చేసారు.ఈ కాన్ఫరెన్స్‌లోఅదనపు కలెక్టర్లు జి ముకుంద రెడ్డి, కదిరవన్ పలని, ఈ. వెంకటాచారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



సిఎంతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ హరిచందన తదితరులు

## అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో సి.వి.ఆనంద్ పూజలు

**చార్మినార్,జూలై 21 ప్రభాతవార్త :** పాతబస్తీ హరిబౌలిలో సోమవారం సాయంత్రం డిజి,నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ తన సతీమణి లలిత ఆనంద్‌తో కలిసి శ్రీ అక్కన్న మాదన్న శ్రీ మహంకాళి మందిరాన్ని సందర్శించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయం ఘటం ఊరేగింపును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరేగింపులో పాల్గొనటం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయం యొక్క 350 సంవత్సరాల చరిత్రను ఆయన వివరించారు.గత నెల రోజుల నుంచి బోనాల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని.ఆలయాలతో పాటు ఘటం ఊరేగింపు మార్గంలో తొక్కిసలాట జరగకుండ పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ ప్రభుత్వ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర అడిషనల్ కమిషనర్ లా అండ్ ఆర్డర్ విక్రమ్ సింగ్ మాన్,జాయింట్ సిపి ట్రాఫిక్ డి.జోయల్,డిసిపి స్పెషల్ బ్రాంచి కె.అపూర్వ రావు,దక్షిణ మండలం డిసిపి స్నేహా మెహ్రా,సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ డిసిపి రక్షిత కృష్ణమూర్తి,ట్రాఫిక్ డిసిపి వెంకటేశ్వర్లు,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న డిజి,నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్,దంపతులు

## కలాన్ని కరవాలం చేసి ప్రజల పక్షాన పోరాడిన దాశరథి


ప్రసంగిస్తున్న హాస్యవధాని డాక్టర్ శంకరనారాయణ

**చిక్కడపల్లి, జూలై 21 ప్రభాతవార్త:** నా తెలంగాణ కోటి రతనాల వీణ అని తన కవుతాధారలతో ప్రజల పక్షాన నిలిచి నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన దాశరథి కృష్ణమాచార్య సాహిత్య చరిత్రలో శాశ్వతంగా వుంటారు అని హాస్యవధాని డాక్టర్ శంకరనారాయణ అన్నారు. సోమవారం ఎందరోమహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా సోమవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన దాశరథి సంస్మరణ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శంకర నారాయణ మాట్లాడుతూ దాశరథి కృష్ణమాచార్య తెలంగాణ ప్రజలకు ఉద్యమ స్పూర్తి కలిగించేరు అని చెప్పారు. నిజాం వ్యతిరేకంగా పోరాడినా సినీ పాటలు రాసినా అయన మానవీయ కోణం కనిపిస్తుందని వివ రించారు. రాజాశ్రయం కోరకుండా నిజాం ను ధిక్కరించి నిలిచిన దాశరథి శాశ్వతం గా నిలిచి వుంటారు అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు స్వరకిన్నెర చింతలపూడి త్రినాథరావు, కళాపోషకులు వడ్లకొండ వెంకటరావు, సీనియర్ పాత్రికేయులు చింతల లక్ష్మిశాంతి తదితరులు పాల్గొన్నారు.

## గాయని భూదేవికి ఉప్పులూరి మల్లికార్జున శర్మ పురస్కారం


గాయని భూదేవికి ఉప్పులూరి మల్లికార్జున శర్మ పురస్కారం ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి జూలై 21 ప్రభాతవార్త:** కళారాధకుడు, గాంధేయవాది, నిరాడంబర రాజకీయ వేత్త ఉప్పులూరి మల్లికార్జునశర్మ ఆ రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మద్య విమోచన ప్రచార కమిటీ అధ్యక్షుడుగా ఉంటూ ఎనలేని సేవలు అందించారని రాజ్యసభపూర్వసభ్యుడు వీ. హనుమంతరావు అన్నారు. సోమవారం జానకి మల్లికార్జున చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభప్రధాన వేదికలో కళాపిపాసి, రవీంద్ర భారతి పూర్వ కార్యదర్శి డాక్టర్ ఉప్పులూరి మల్లికార్జున శర్మ 87వ జయంతి సందర్భంగా గాయని భూదేవికి ఉప్పులూరి మల్లికార్జున శర్మ స్మారక పురస్కార ప్రదానోత్సవ సభను నిర్వహిచారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన హనుమంతరావు నిర్వాహక సంస్థ పక్షాన గాయని భూదేవి ఘనంగా సత్కరించి, ఉప్పులూరి మల్లికార్జున శర్మ స్మారక పురస్కారం ప్రదానం చేశారు. ఈ సభలో గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి, విశ్రాంత పోలీస్ ఉన్నతాధికారి డాక్టర్ సీ. ఎన్. గోపీనాథ్ రెడ్డి, డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్, లవంగిశర్మ. బీ.సాయి వీరంతా గాయని భూదేవి గాన ప్రతిభను కొనియాడుతూ మాట్లాడారు. ఉప్పులూరి శ్రీనివాస్, కందుకూరి సత్యవతి, మల్లెల వసుంధర, పాల్గొన్నారు.

## 26న గోవాలో డ్రీమ్ అచీవ్మెంట్ అవార్డ్సు-2025 ప్రధానోత్సవం


లోగోను ఆవిష్కరిస్తున్న సముద్రాల వేణుగోపాలాచారి

**సైఫాబాద్, జూలై 21 ప్రభాతవార్త:** రాయల్ సక్సెస్ ఇంటర్‌నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ ఆధ్వర్యంలో ప్రముఖ నిష్ణాతులైన వారిని గుర్తించి 'డ్రీమ్ అచీవ్మెంట్ అవార్డ్సు-2025' ప్రదానం చేయడం అభినందనీయమని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి చెప్పారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన లోగోను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అన్ని రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులకు అవార్డ్సు అందజేయడం గొప్ప అవకాశమని, ఈ అవకాశం అందరికి లభించదన్నారు. సంస్థ డైరెక్టర్ హారిక, చీఫ్ దిలీప్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన గోవాలో ఈ అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుందని, ముఖ్యఅతిధులుగా రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిషప్ ఆనంద్‌కుమార్, డా.అబ్రహాం, లావణ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో ఆర్‌పిఐ పోటీ చేస్తుంది : పద్మారావు


పార్టీలో చేరిన వారిని సత్కరిస్తున్న టి.పద్మారావు

**సైఫాబాద్, జూలై 21 ప్రభాతవార్త:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అన్ని ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని, అభ్యర్థులను రంగంలోకి దించుతుందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పిఐ-ఎ) ఎపి, తెలంగాణ రాష్ట్రాల చీఫ్ కో-ఆర్డినేటర్ టి.పద్మారావు తెలిపారు. ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ అశయాల సాధన కోసం తమ పార్టీ ముందుకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో పలువురు రిటైర్డ్ అధికారులు జె.చంద్రరావు, జి.మరియన్న, జె.చంద్రశేఖర్ తదితరులు ఆర్‌పిఐలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ పార్టీ కార్యకర్తలు రెండు తెలుగు రాష్ట్రాలలో సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపట్టారని, ఆనేక మంది అంబేద్కర్ అశయాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, దళితులు, పేదలకు సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని మార్చాలని ఎవరైన ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్‌కుమార్, కార్యదర్శి దాసరి ప్రభు పాల్గొన్నారు.


బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలో భక్తి,శ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించేందుకు వెళ్తున్న చిన్నారి దృశ్యం

## మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ : వేణుగోపాలాచారి


గురువులను సత్కరిస్తున్న వేణుగోపాలాచారి, రమణారావు, లలితారావు తదితర అతిథులు

**రవీంద్రభారతి, జూలై 21 ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలకు ప్రతీక బోనాల పండుగని, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఆషాడమాసంలో, మిగతా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో శ్రావణమాసంలో ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం అలనాటి నుండి ఆనవాయితీగా వస్తుందన్న కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి వీటిని కాపాడుకుంటూ ముందుతరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. సుప్రసిద్ధమైన ఈ బోనాల పండుగను జాతీయ అంతర్జాతీయంగా ఉన్న తెలుగు వారు ఆనందోత్సాహాలను జరుపుకుంటారని గుర్తుచేశారు. బోనాల ప్రాముఖ్యతను, నాట్యగురువులు నేర్పిన రకకాల విన్యాసాలను చాటిచెప్పాలన్న లక్ష్యంతో సంస్థ తెలంగాణ బోనాల జాతరను నిర్వహించడం హర్షదాయకమని కె.వి.రమణారావు, లలితరావులను అభినందించారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ ఆషాడమాస బోనాల వేడుకలను పురస్కరించుకొని సంస్థ అధ్యక్ష కార్యదర్శులు లయన్ లలితారావు, లయన్ కె.వి.రమణారావు నేతృత్వంలో కళాకారుల ఆటపాటల ధూంధాంతో హోరెత్తిన బోనాల జాతరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మాజీమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి విశిష్ట అతిథులు రాగిణి, స్వప్న తదితరులతో కలిసి ఈనాటి బోనాల జాతర ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారుల సంగీత నాట్య గురువులు 21మందిని ఘనంగా సత్కరించి కళాకారులకు జ్ఞాపికలు అందజేసి ఎంతగానో అభినందించారు.

## సమాజ సేవలో బాపూజీ పాత్ర అమోఘం : సీతారాం ధూళిపాళ


మణికొండలో కేంద్ర ప్రభుత్వ సహకార శాఖ మాజీ డైరెక్టర్ బత్తుల బాపూజీని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ. తదితరులు.

**నార్సింగి, జూలై 20 ప్రభాతవార్త :** సమాజ సేవలో బాపూజీ పాత్ర అమోఘమైందని మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. సోమవారం మణికొండలో ఉంటున్న కేంద్ర ప్రభుత్వ సహకార శాఖ మాజీ డైరెక్టర్, విఆర్4యు ఎన్జీఓ స్థాపక అధ్యక్షులు బత్తుల బాపూజీని బిఆర్ఎస్ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీలో కొన్నేళ్ల నుంచి విఆర్4యు సంస్థ వేదికగా బాపూజీ అందిస్తున్న సేవలు అందరికి స్పూర్తినిస్తున్నాయన్నారు. ఈ సమాజం మనకేమిచ్చింది అని కాకుండా ఈ సమాజానికి మనం ఏమైనా చేయాలన్న సంకల్పంతో విఆర్4యు సంస్థను స్థాపించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింప చేశారని తెలిపారు. అలాగే వేసవి కాలంలో ప్రజలు అత్యధికంగా ఉండే బస్టాపుల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేసి, చల్లటి మంచి నీటితో పాటు, మజ్జిగను కూడా అందజేశారని తెలిపారు. తీసుకోవడంలో కన్నా ఇవ్వడంలోనే అధికమైన సంతృప్తి లభిస్తుందని బాపూజీ చెబుతారన్నారు. ఇతర ప్రాణుల కోసమే ప్రకృతిలోని చెట్లు పుష్పాలు, ఫలాలు ఇస్తాయని, నదులు వేల కిలోమీటర్ల దూరం పారుతాయని, ఈ ప్రకృతిని చూసి విచక్షణను పొందిన మనుషలం స్పూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు. ఇవ్వడమే ప్రకృతి లక్షణమని, ఆర్థికంగా స్థిరపడ్డ ప్రతీ ఒక్కరూ సమాజ సేవ చేసేందుకు ముందుకు వచ్చేలా బాపూజీ కృషి చేస్తున్నారన్నారు. బాపూజీని కలిసిన వారిలో అధికార ప్రతినిధి బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు షేక్ ఆరిఫ్‌లు తదితరులు ఉన్నారు.

# కార్వాన్‌లో ముగిసిన బోనాల ఉత్సవాలు

### - భవిష్యవాణి వినిపించిన సుశీలమ్మ -పూజల పట్ల సంతృప్తి చెందని అమ్మవారు

**మెహిదీపట్నం, జూలై 21, ప్రభాతవార్త :** ఆషాడమాస బోనాల ఉత్సవాలు కార్వాన్ లో ఆద్యాంతం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక భక్తులు అమ్మవార్లకు బోనాలు, నైవేద్యాలు సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. చల్లంగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని కార్వాన్ దర్బార్ మైసమ్మ మహంకాళి దేవి అమ్మవార్లకు సోమవారం బలిగంప, రంగం గావు కార్యక్రమాలతో పాటు తొట్టెల నిమజ్జనం, అమ్మవారి పలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు బలిగంప, గావు కార్యక్రమాలు నిర్వహించారు. భవిష్యవాణి అనంతరం కార్వాన్ పరిసర ప్రాంతాల నుండి అమ్మవారి ఫలహార బండ్లు బ్యాండ్ మేళాలతో యువకుల కేరింతల నడుమ ఉత్సాహంతో ముగిసాయి.

**భవిష్యవాన్ని వినిపించిన సుశీలమ్మ.**

కార్వాన్ దర్బార్ మైసమ్మ దేవాలయ ప్రాంగణం వద్ద సుశీలమ్మ భవిష్యవాణి వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...తమకు మరో ఐదు వారాలపాటు మహిళలు పచ్చని చీరలు, గాజులు ధరించి బెల్లం పప్పు నైవేద్యం సమర్పించి సాకలు పోసి పూజలు నిర్వహించాలన్నారు. వర్షాలు సకాలంలో కురవని, కొన్ని ఇబ్బందులు తప్పవని, ఆలయ పవిత్రతను కాపాడాలని సుశీలమ్మ రంగంలో వినిపించింది.

# మహిళలు, పేదలకు అండగా 'అపూర్వ' సేవలు

### -బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీ పద్మజ


మహిళలకు నూతన వస్త్రాలను అందిస్తున్న బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి, అపూర్వ మహిళా శిశు సంక్షేమ సంస్థ అధినేత్రి లక్ష్మీ పద్మజ

**చిక్కడపల్లి జూలై 21 ప్రభాతవార్త:** మహిళల సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని, బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి, అపూర్వ మహిళా శిశు సంక్షేమ సంస్థ అధినేత్రి లక్ష్మీ పద్మజ అన్నారు. సోమవారం గాంధీనగర్‌లో బాలికలకు, పిల్లలకు అహార పదార్థాలు, దుస్తులతో పాటు ఇతర అవసరమైన వస్తూవుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీపద్మజ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు సంబంధించిన అంతర్గత గృహహింస, పని ప్రదేశాలలో లైంగిక వేదింపులు వంటి వాటి నిర్మూలనకు తీసుకోవాల్సిన న్యాయసలహాలు, సూచనలు, చర్యలకు సంబంధించి విపులంగా చర్చించడంతో పాటు చట్టపరమైన పరిష్కారాలను అడిగి తెలుసుకుని సలహాలను అందిస్తున్నామన్నారు. ఆయా సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే సంకల్పంతో అన్ని ప్రాంతాలలో పర్యటిస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు తోడుగా నిరుపేదలకు, దివ్యాంగులకు, చిన్నారులకు, మహిళలకు ఆసరాగా గత కొన్ని దశాబ్దాల నుంచి పెద్ద ఎత్తున సేవాకార్యక్ర మాలు నిర్వహిస్తున్నామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ మహిళా ఉద్యోగులకు ఆహారం, నూతన వస్త్రాలను అందించామని, తమ సంస్థ ఆధ్వర్యంలో తరుచూ అన్నదానాలు, వస్త్ర, విద్యాదానాలు నిర్వహిస్తూ ఆపన్నులకు తలలో నాలుకలా నిలుస్తున్నామని, కొంతమంది దాతలు కూడా తమకు సహకరిస్తున్నారన్నారు.

# దాడి యత్నించిన దుండగులను శిక్షించాలి : ఆనంద్ బాబు


ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను పరామర్శిస్తున్న జంపనప్రతాప్, మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, వైస్.చైర్మన్ దేవుడు

**కంటోన్మెంట్,జూలై 20 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీగణేష్ వాహనంపై ఓయు పిఎస్ పరిధిలో గుర్తు తెలియని దుండగులు దాడి చేయడం సరైంది కాదని,దాడి చేసిన దుండగులపై కఠినంగా శిక్షించాలని బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు గౌడ్,వైస్ చైర్మన్ డి.బి.దేవేందర్ దేవుడు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి ఉస్మానియా యూనివర్సిటీ సమీపంలోని మాణికేశ్వర్ నగర్‌లో జరిగే బోనాల వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తుండగా ఓయు పిఎస్ సమీపంలో 30 మంది దుండగులు ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకొని కారు అద్దాలు పగులగొట్టేందుకు యత్నించి భయభ్రాంతులకు గురి చేశారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ వాహనంపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం బ్రాండ్‌ను అనుకరిస్తున్న నకిలీ కంపెనీ బహిర్గతం

### నకిలీ ట్యాంకులు, సామగ్రి స్వాధీనం చేసుకోమని కోర్టు ఆదేశం


నకిలీ ఉత్పత్తులను విక్రయిస్తున్న వారిని అరెస్ట్ చేసిన పోలీసులు

**పేట్ బషీరాబాద్, జూలై 21, ప్రభాతవార్త**

30 సంవత్సరాలకు పైగా నీటి నిల్వ ట్యాంకులు, సంబంధిత ఉత్పత్తుల తయారీలో నమ్మకమైన బ్రాండ్‌గా నిలిచిన సుప్రీం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, తమ బ్రాండ్ గుర్తింపును అనుకరిస్తూ నకిలీ ఉత్పత్తులను విక్రయిస్తున్న హైదరాబాద్‌కు చెందిన జై ధనలక్ష్మి కంపెనీపై నిర్ణయాత్మక చట్టపరమైన చర్య తీసుకుంది. ఈ మేరకు సుప్రీమో బ్రాండ్ పేరుతో నకిలీ ట్యాంకులను మార్కెట్లో విక్రయిస్తున్న ఈ కంపెనీ, సుప్రీం ఇండియా ట్రేడ్‌మార్క్, కాపీరైట్‌ను ఉల్లంఘించిందని తేలింది. సుప్రీం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు కస్టమర్ల నుండి సుప్రీమో బ్రాండ్‌తో నకిలీ ట్యాంకులు విక్రయిస్తున్నట్లు అనేక ఫిర్యాదులు అందిన నేపథ్యంలో.. ఫిర్యాదులను సీరియస్‌గా పరిగణించిన సుప్రీం ఇండియా, ఢిల్లీ కమర్షియల్ కోర్టులో కేసు దాఖలు చేసింది. నవ్‌కార్ అసోసియేట్స్‌కు చెందిన న్యాయవాదులు నమ్రతా జైన్, విజయ్ సోని, కృష్ణమణి తివారీల బృందం కోర్టు నుండి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, తాజా కోర్టు ఆదేశాల మేరకు, హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరిలో జై ధనలక్ష్మి ఫ్యాక్టరీపై స్థానిక కమిషనర్ దాడి చేయడానికి ఆదేశాలు జారీ అయ్యాయి. జూలై 21, 2025న, హైదరాబాద్ పోలీసుల సహకారంతో నవ్‌కార్ అసోసియేట్స్ బృందం రెండోసారి ఫ్యాక్టరీపై దాడి చేసి, మరిన్ని నకిలీ ట్యాంకులు, బ్రాండింగ్ మెటీరియల్స్‌ను జప్తు చేసింది. ఈ క్రమంలో ఫ్యాక్టరీని సీల్ చేయడంతో పాటు, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, ఈ చట్టపరమైన విజయం, కంపెనీ బ్రాండ్ గుర్తింపు, కస్టమర్ల నమ్మకాన్ని కాపాడుకునేందుకు దాని నిబద్ధతను మరింత బలపరిచిందని సుప్రీం ఇండియా పేర్కొంది. ఈ సందర్భంగా సుప్రీం ఇండియా తన కస్టమర్లను, రిజిస్టర్డ్ లోగో, ట్రేడ్ మార్క్ అసలైన ప్యాకేజింగ్‌తో వచ్చే నిజమైన సుప్రీం ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలని కోరింది.

# భద్రతా సిబ్బందిని పెంచుకోవడానికి ఎమ్మెల్యే డ్రామా : మన్నె క్రిషాంక్


సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ మీడియా కన్వీనర్ మన్నె క్రిషాంక్ తదితరులు

**కంటోన్మెంట్,జూలై 21 ప్రభాతవార్త:** గ్రేటర్‌లోని అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేకు రక్షణ లేక పోతే సామాన్య ప్రజలకు ఎలా రక్షణ ఉంటుందని బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిషాంక్ తెలిపారు. సోమవారం పికెట్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 ఆదివారం రాత్రి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌పై దాడి చేసిన వారిపై ఎందుకు కేసునమోదు చేయలేదని ప్రశ్నించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేకు మరింత భద్రతా సిబ్బందిని పెంచుకోవడానికి డ్రామా అడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే పై 50 మంది దుండగులు దాడి చేశారని ఫిర్యాదు చేస్తే పోలీసులు 6 మందిని అరెస్టు చేశారని, తమ సొంత పార్టీ నాయకులు ఓ రౌడీ షీటర్‌తో ప్రాణ భయం ఉందని నార్త్ జోన్ డిసిపికి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యేపై దాడి చేశారని డ్రామా ఆడుతున్నారని తెలిపారు.

## సాంస్కృతిక రంగ సారథి గుదిబండి వెంకట రెడ్డి ఆకస్మిక మృతి.. ప్రముఖుల సంతాపం

**చిక్కడపల్లి, జూలై 21 ప్రభాతవార్త:** జి వి ఆర్ కల్చరల్ ఫౌండేషన్ స్థాపకుడు సాంస్కృతిక రంగ సారథి గా పేరు పొందిన గుదిబండి వెంకట రెడ్డి (85) ఈ రోజు తెల్లవారు ఝామున ఆకస్మికంగా మృతి చెందారు ఆదివారం రాత్రి గుంటూరు నుంచి బస్సు లో తిరుగు ప్రయాణంలో నార్కెట్ పల్లి సమీపం లో బస్సు లారీ నీ గుద్దటం తో బస్ లో వున్న వెంకట రెడ్డి ఆయన సహచర సాంస్కృతిక రంగ ప్రముఖుడు శంకర్ ముందుకు పడిపోయారు తలకు బలమైన గాయం వల్ల వెంకట రెడ్డి అక్కడి కక్కడే మరణించారు శంకర్ వైద్యశాల లో చికిత్స పొందుతున్నారు ఊహించని ఈ సంఘటన పట్ల పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి చెందారు ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ సమైక్య ఆంధ్ర ప్రదేశ్ లో రాష్ట్ర సచివాలయం లో అంచెలంచలుగా ఎదిగిన వెంకట రెడ్డి తనకు అత్యంత అప్తుడు అన్నారు ఐదు దశాబ్దాలు పైగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి పలువురు నృత్య సంగీత కళా కారులను టి వి కళా కారులను ప్రోత్సహించిన వెంకట రెడ్డి మంచి సాహితీ ప్రియుడు అని ఆయన జన్మ దినోత్సవం సందర్భం ఏదో అంశం పై కవిత సంకలనాలు వెలువరించే వారు అని గుర్తు చేశారు భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ వయసును అధికమించి తరచూ కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ సన్నిహితుడు అయిన వెంకట రెడ్డి మృతి బాధాకరం అన్నారు. సాంస్కృతిక సంస్థలు ప్రతినిధులు రసమయి రాము వంశీ రామరాజు కిన్నెర రఘురాం అభినందన భవాని రాగసప్త స్వరం రాజ్యలక్ష్మి , యువ కళా వాహిని లంక లక్ష్మి నారాయణ ఆరాధన లోకం కృష్ణయ్య, స్వరకిన్నెర చింతలపూడి త్రినాథరావు, కళా నిల యం సురేందర్ తదితర ప్రముఖులు మంచి కార్యకర్త ఆత్మీ యుడు ను కోల్పోయామనీ అన్నారు సాహితీ కిరణం పత్రిక సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు కవులు పెదురి వెంకట దాసు రఘుశ్రీ రాఘవ రెడ్డి మరెందరో తమ బాధ వ్యక్తం చేశారు.

త్యాగరాయ గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి గాన సభ తో వెంకట రెడ్డికి ఎంతో అనుబంధం ఉందని ఆయన సంస్థ కార్యక్రమాలు ఎక్కువగా గాన సభలో చేసే వా రని తెలిపారు సాంస్కృతిక రంగం పెద్ద దిక్కును కోల్పోయింది అని సంతాపం తెలిపారు.

## 26వ ఏ.వి.సావిత్రి లలిత సంగీత పోటీల దరఖాస్తులకు ఆహ్వానం

**చిక్కడపల్లి జూలై 21 ప్రభాతవార్త:** ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్య నాటక సమితి ఆధ్వర్యములో 26వ ఎ.వి. సావిత్రి స్మారక లలిత సంగీత పోటీలను ఆగస్టు నెలలో నిర్వహించనున్నట్లు నిర్వాహక సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, కార్యదర్శి ఆర్.ఎన్. సుధారాణిలు తెలియజేసారు. జంటనగరాలకు చెందిన యువ గాయనీ గాయకులు ఈ పోటీలలో పాల్గొనవచ్చనీ, వయస్సు ఆధారంగా పోటీదారులకు సీనియర్ ( 17 నుంచి 23 సంవత్సరాలు ) జూనియర్ ( 13 నుంచి 16 సంవత్సరాలు), సబ్‌జూనియర్ ( 8 నుంచి 12 సంవత్సరాలు) విభాగాలలో పోటీలను నిర్వహిస్తామన్నారు. సినిమా పాటలను అనుమతించరని, పోటీదారులు హింది లేదా తెలుగు భాషల్లో పాడవచ్చు. విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేస్తారు. దరఖాస్తు ఫారాలను వై.యం.సి.ఎ. కార్యాలయం , నారాయణగూడలో పొందవచ్చు. పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను ఆగస్టు 6వ తేదీ లోగా అందజేయాలని ఆర్. ఎన్. సుధారాణి తెలియజేసారు. ఇతర వివరాలకు 8919792216 ద్వారా సంప్రదించ వచ్చు.

### జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
### తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

**చిక్కడపల్లి, జూలై 21 ప్రభాతవార్త:** జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ద్వితీయ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, జర్నలిస్ట్ కుటుంబ పిల్లలకు ఉచిత విద్య, హెల్త్ కార్డులు, రాష్ట్రం వ్యాప్తంగా ఉచితంగా బస్సు పాస్, ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభ లో రాష్ట్రం కార్యనిర్వాహక కార్యదర్శి శ్యామ్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొరివి సతీష్, దుర్గం బాలు, జి రాము, రాఘవేందర్ యాదవ్, రామ కృష్ణారెడ్డి, నరసింహులు, కొలిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

### చంద్రబాబునాయుడి పేరుపై టిడిపి నేతల ప్రత్యేక పూజలు


కట్టమైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించిన టీడీపీ నేతలు

**ముషీరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి గోత్ర నామాలతో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల సందర్భంగా సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో వికలాంగుల సంస్థ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ పి.సాయిబాబా టీడీపీ నేతలతో కలసి అమ్మవారికి అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, ఇరు రాష్ట్రాలు అభివృద్ధిపథంలో దూసుకువెళ్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, కిరణ్‌కుమార్, భానుప్రకాష్, బి.రాజు, సుక్రవేది, కృష్ణస్వామి పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేపై దాడి ఖండించిన ముప్పిడి గోపాల్


ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను పరామర్శిస్తున్న ముప్పిడి గోపాల్

**కంటోన్మెంట్,జూలై 20 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌పై జరిగిన దాడిని బోయిన్‌పల్లి మార్కెట్ తొలి చైర్మన్ ముప్పిడిగోపాల్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయనను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మురళీ ముదిరాజ్, పాపారావ్, బాల క్రిష్ణారెడ్డి దర్గరవి, అల్లాడి రవి, రాజశేఖర్, సాయిబాబా పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా పలహారపు బండ్ల ఊరేగింపు


పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ మమత సంతోష్‌గుప్త

**అఫ్జల్‌గంజ్,జూలై 21ప్రభాతవార్త:** ఆషాడ మాసం బోనాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రిహన్‌మాన్‌టేకిడిలోని ఉమామహేశ్వరి,మహంకాళి జాత నిర్వాహకులు కాంగ్రెస్ యూత్ నాయకులుపి.అర్జున్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలహారపుబండి ఊరేగింపులో మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్తలు విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.పలహారపు బండ ఊరేగింపు పురవీధుల్లో నిర్వహించారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### బోయిన్‌పల్లిలో ఘనంగా పలహార బండ్ల ఊరేగింపు


బోయిన్‌పల్లిలో పలహార బండి ఊరేగింపులో పాల్గొన్న జంపనప్రతాప్

**కంటోన్మెంట్,జూలై 20 ప్రభాతవార్త:** ఆషాడమాసం బోనాల జాతర మహోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం రాత్రి బోయిన్‌పల్లిలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన పలహారం బండి,తొట్టెల ఊరేగింపు వేడుకల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిబాబా యాదవ్,బచ్చన రాజు,దామోదర్ గౌడ్, గిరి, శశి, అశోక్, యాదయ్య, అచ్చయ్య, వరప్రసాద్,మధు, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శాంతి కళ్యాణం


శాంతి కళ్యాణంలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి సీనియర్ నాయకులు పెద్దోజు రవీంద్ర చారి దంపతులు,భక్తులు

**చార్మినార్,జూలై 21 ప్రభాతవార్త :** పాతబస్తీ హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరంలో శాంతి కళ్యాణం,శ్రీ శివ పార్వతుల కళ్యాణం అత్యంత వైభంగా జరిగింది. శివ పార్వతుల కళ్యాణానికి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పట్టు వస్త్రాలు పంపించారని రాష్ట్ర టిడిపి సీనియర్ నాయకులు రవీంద్ర చారి తెలిపారు.భువనేశ్వరి పంపించిన పట్టు వస్త్రాలను శాంతి కళ్యాణంలో సమర్పించామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వినోద్ కుమార్,ఎం.వాసవి సతీమణి దంపతులు,ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ జి,రాఘవేందర్,ఆలయం కమిటి ప్రతినిధులు సతీష్, దత్తాత్రేయతో పాటు పలువురు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల విలువచేసే వైరు బండిళ్లు దోచుకెళ్ళిన దుండగులు

**పేట్ బషీరాబాద్, జూలై 21, ప్రభాతవార్త**

స్టోర్ రూమ్‌లో నుంచి వైర్లు దోచుకెళ్లారని బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపి వివరాల ప్రకారం గాజులరామారం ఉషాముళ్ళపూడి కాలనీలో పెంటయ్య కుమారుడు బాబుగౌడ్ అపార్ట్‌మెంట్‌లో సూపర్వైజర్‌గా పని చేస్తున్నాడు. చింతల్ పద్మానగర్ ఫేజ్ 2లో అపార్ట్‌మెంట్‌లోని స్టోర్ రూములో దాచిపెట్టిన లక్ష రూపాయల విలువచేసే వైరు బెండలను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఈనెల 20వ తారీఖున దోచుకెళ్లారని, ఈనేల 21న బాధితుడు పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తిమిరంతో సమరంచేసిన కవిసూర్యుడు దాశరథి

**- ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి**



దాశరథిపై వీడియోను ఆవిష్కరిస్తున్న కె.వి.రమణాచారి, భూదేవి, సతీష్ తదితరులు

**నాంపల్లి, జూలై 21 ప్రభాతవార్త :**

ప్రఖ్యాత తెలుగుకవి, నిరంతరం తిమిరంతో సమరంచేసి కాంతికవాటాలు తెరిచిన కవిసూర్యుడు డా. దాశరథి కృష్ణమాచార్య అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. ఆయన ప్రాంతాలకు అతీతుడైన కాంతదర్శి దాశరథిని తలచుకొంటే ఒళ్లు కవిరిచెట్టవుతుందన్నారు. జీవించి ఉన్నంతకాలం తెలంగాణ కోసం కలవరించి ఎన్నో కవితలు వ్రాసారని, నా తెలంగాణ నేల సౌందర్యసీమ, కోటి అందాలజాన, కోటి రత్నాలవీణ అన్నారని గుర్తుచేశారు. తెలంగాణ రావడానికి గొప్పకారకుడైన దాశరథి జయంతిని తలచుకొంటూ ఆయనపై పద్యానికి ప్రముఖ గాయని భూదేవి, సతీష్‌తో కలిసి తన గానకౌసలంతో రూపకల్పనచేసి వీడియోతీయడం దాన్ని నేడు నా చేతులమీదుగా విడుదల చేయడం భాగ్యంగా భావిస్తున్నానని తెలిపారు. భూదేవి దాశరథిపట్ల చూపుతున్న మమత మమకారం ఒక కవిపట్ల గౌరవానికి నాంది అని వారిని ఎంతగానో అభినందిస్తూ 22 దాశరథి జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆల్విన్ కాలనీలో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు...



ఫలహారం బండి ఊరేగింపు ఉత్సవాలలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కెపిహెచ్బి కాలనీ, జూలై 21, ప్రభాతవార్త**

బోనాల పర్వదిన శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జన్మభూమి కాలనీ, శివమ్మా కాలనీ, ఇంద్రహిల్స్‌లో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు ఉత్సవాలకు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరై ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా డివిజన్‌లోని అన్ని అమ్మవారి ఆలయాలలో కన్నుల పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ జరుపుకోవడం జరిగిందని అన్నారు. డివిజన్ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు.కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆదిత్య నగర్‌లో ఉచిత వైద్య శిబిరం...



వైద్య శిబిరాన్ని ప్రారంభించిన లోకాయుక్త డీఎస్పీ విద్యాసాగర్

**కెపిహెచ్బి కాలనీ, జూలై 21, ప్రభాతవార్త**

హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్ కమిటీ హాల్‌లో ప్రసాద్ హాస్పిటల్ సౌజన్యంతో గణేష్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ టెంట్ హౌస్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా లోకాయుక్త డీఎస్పీ విద్యాసాగర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సమ్మెట ప్రసాద్ మాట్లాడుతూఆధునిక జీవనశైలిలో ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపించాలని శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకునే దిశగా ఇలాంటి హెల్త్ క్యాంపులు ఎంతో అవసరమని అన్నారు. ఈ శిబిరంలో ఈసీజీ, టుడిఎకో, ఎక్స్‌రే, బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లజోళ్ళు, ఔషధాలు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ హెల్త్ క్యాంప్‌లో 400 మందికి పైగా కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ హాస్పిటల్ డాక్టర్స్, స్టాఫ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహాకాళీ అమ్మ వారికి బోనం సమర్పించిన దేవాదాయ శాఖ కమిషనర్ దంపతులు



,శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారికి బోనం తీసుకు వస్తున్న దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్.వెంకటరావు దంపతులు.

**బేగంపేట జులై 21,ప్రభాతవార్త**

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారిని దేవదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఎస్.వెంకటరావు దంపతులు సోమవారం దర్శించుకుని బోనం సమర్పించి మొక్కు తీర్చుకున్నారు.లష్కర్ లో అమ్మ వారి ఆషాడ బోనాల జాతర దిగ్విజయంగా ముగిసింది.సోమవారం కమీషనర్ దంపతులు ఆలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయాల ప్రకారం కమీషనర్ దంపతులకు స్వాగతం పలికారు.ముందుగా అమ్మ వారికి వారు బోనం సమర్పించారు.అనంతరం వారు ఆలయంలో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి కమీషనర్ దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.తీర్థ ప్రసాదాలను అందజేసారు.

## గడప శ్రీనివాస్ మృతి తీరని లోటు : తలసాని శ్రీనివాస్ యాదవ్



గడప శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న తలసాని

**సికింద్రాబాద్, జూలై 21 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ సీనియర్, బౌద్ధనగర్ మాజీ అధ్యక్షుడు గడప శ్రీనివాస్ సోమవారం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. ఆయన పార్థివదేహానికి మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. టీడీపీలో ఆయన అందించిన సేవలు ఎన్నటికి మరువలేనివని శ్రీనివాస్ యాదవ్ కొనియాడారు. మాజీ కార్పొరేటర్ వెంకటరమణి, కంది నారాయణ, బీజేపీ మహంకాళి జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణిలు ఘన నివాళులు అర్పించారు.

## పేద ఆర్యవైశ్యుల విద్యాభివృద్ధిలో భాగస్వాములమవుదాం

**-ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కల్వ సుజాత**



రు.లు. 35వేల రూపాయల చెక్కును అందజేస్తున్న తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కల్వ సుజాత, వాసవి సేవక్ అధ్యక్షులు అల్లాడి మహేష్‌కుమార్ తదితరులు

**కుత్బుల్లాపూర్, జూలై 21 ప్రభాతవార్త**

ఆర్యవైశ్య నిరుపేదల విద్యాభివృద్ధిలో సంఘటితంగా చేదోదు వాదోదుగా నిలవాలని తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కల్వ సుజాత పిలుపునిచ్చారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ కాకతీయ హిల్స్ వద్ద సర్వపిండి హోటల్ నిర్వాహకుడి కుమారుడు టి.కుశాల్ చంద్రకు ఇంజనీరింగ్ విద్యకు సంబందించిన ఫీజును వాసవిసేవక్ టీం సేవాసంస్థ ఆధ్వర్యంలో అందజేశారు. ఈసందర్భంగా తెలంగాణ ఆర్య వైశ్యకార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కల్వ సుజాత చేతులమీదుగా ఆర్థిక సహాయాన్ని అందించి అనంతరం ఆమె మాట్లాడుతూ నిరుపేద ఆర్యవైశ్యుల ఉన్నతవిద్యకు సమిష్టిగా తోడ్పాటును అందించాలని విజ్ఞప్తిచేశారు. నిజాంపేట్ వాసవి సేవక్ టీం' అధ్యక్షులు అల్లాడి మహేశ్‌కుమార్‌గుప్తా మాట్లాడుతూ బిటెక్ చేరికకు బౌరంపేట్ డిఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో సీటువచ్చినా ఫీజుకట్టలేని స్థితిలో ఉన్న కుశాల్‌చంద్రకు తమ సేవాసంస్థద్వారా రు.లు.35వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. వాసవి సేవక్‌టీం విద్యార్థుల ఉన్నతవిద్యకు పూర్తి సహాయ, సహకారాలను అందిస్తున్నట్లు తెలిపారు. కుశాల్ చంద్ర ఇంటర్‌లో 945/1000 మార్కులు సాధించారని, బిటెక్ ప్రవేశపరీక్షలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రభుత్వర్యాంపు సాధించారని ఇలాంటి ప్రతిభ కలవారికి ఉన్నత విద్యకు వాసవి సేవక్ టీమ్ తోడ్పాటును అందిస్తుందన్నారు. కార్యక్రమంలో వాసవి సేవక్ టీమ్ కోశాధికారి నీరుమల్ల వెంకటేశ్, సభ్యులు చిటుమల్ల ఆజయ్, చంద్రహాస్ వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల ఫలహారం బండ్ల ఊరేగింపు



ఫలహారం బండ్ల ఊరేగింపులో పాల్గొన్న సత్యం శ్రీరంగం

**కెపిహెచ్బి కాలనీ, జూలై 21, ప్రభాతవార్త**

అమ్మవారి కృపా కటాక్షాలు ఎల్లవేళల ప్రజలపై ఉండాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. బోనాల పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి నియోజకవర్గం పలు డివిజన్‌లలో నిర్వహించిన ఫలహారం బండ్ల ఊరేగింపులో డా. సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఉత్సవాలు, జాతరలు మన సంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయి యన్నారు. నేటి తరం యువతకు వీటి గురించి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఉరేగింపులో కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, డీజే పాటలతో, డప్పుల వాయిద్యాల ఎంతగానో చూపరులను ఆకట్టుకున్నాయి. మహిళలు, చిన్నారులు, యువకులు ఎంతో ఉత్సాహంగా వెంట రాగా ఊరేగింపులు ఎంతో కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ పుష్పా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బేగంపేట శ్రీనివాస్ రెడ్డి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, గాజుల మహేష్ గౌడ్, సాయి, కలికోట శంకర్, బాలరాజ్, శ్రవణ్, మల్లేష్ యాదవ్, ఎల్లేష్ యాదవ్, నరసింహ యాదవ్, కుమార్ యాదవ్, సప్పిడి భాస్కర్, రమాదేవి, గంధం చంద్రశేఖర్, అరుణ్ గౌడ్, బాకీ, రాకేష్, పర్వేజ్, అనిల్ యాదవ్ బత్తుల, శ్రీ జై భవాని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ బండారి నవీన్ గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పప్పు బెల్లాలతో శాఖ పెట్టండి

**-బేగంపేట భూలక్ష్మమ్మ ఆలయంలో రంగంలో స్వర్ణలత**



శ్రీభూలక్ష్మమ్మ ఆలయం వద్ద భవిష్యవాణి వినిపిస్తున్న స్వర్ణలత.

**బేగంపేట జులై 21,ప్రభాతవార్త**

ఆషాడ బోనాల జాతరలో భాగంగా బేగంపేట ప్రకాశం నగర్ శ్రీరామలింగేశ్వర దేవస్థానంలోని శ్రీభూలక్ష్మమ్మ ఆలయంలో సోమవారం నిర్వహించిన రంగం కార్యక్రమంలో మాతంగి స్వర్ణలత రంగం (భవిష్యవాణీ) వినిపించారు. భక్తులు ఐదు వారాల పాటు సామూహికంగా పప్పు,బెల్లాలతో శాక సమర్పించాలని,ధన్వంతరి హోమం నిర్వహించి ప్రజలంతా పాల్గొనాలంటూ తెలియజేసింది.ఆదివారం అమ్మ వారి ఆలయంలో బోనాల కార్యక్రమం అంగ రంగ వైభవంగా నిర్వహించగా సోమవారం రంగం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు చేసిన పూజలు తనకు సంతృప్తి నిచ్చాయని,స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.ప్రతి బిడ్డను చల్లంగా కాచి కాపాడుకుంటానన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత విశాల్ సుధాం,జాండ్ల కృష్ణ ,శేఖర్ ఆలయ వాలెంటీర్లు అర్చకులు మఠం సదాశివుడు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫతేనగర్‌లో ఘనంగా ఘటం సమర్పణ వేడుకలు...



ఘటం సమర్పణ వేడుకల్లో పాల్గొన్న సహదేవ్ గౌడ్

**కెపిహెచ్బి కాలనీ, జూలై 21, ప్రభాతవార్త**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్‌లో ఘటం సమర్పణ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముద్దాపురం సహదేవ్ గౌడ్ మాట్లాడుతూ ఫతేనగర్ డివిజన్లో గత 150 సంవత్సరాలుగా శ్రీ పోచమ్మ తల్లికి మొదటి ఘటం తమ కుటుంబ సభ్యులు సమర్పించడం చాలా సంతోషంగా అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియజేశారు. ఘటం సమర్పణలో స్థానిక నాయకులు కంచి మహేందర్, రమేష్, అనిల్, రాజు పటేల్, పాండు,వారాల స్వామి,శివ,అభినవ్, వరుణ్ పాల్గొన్నారు.

## ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే జన్మదిన వేడుకలు



కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేస్తున్న వి.హనుమంతరావు, లక్ష్మణ్‌యాదవ్, శ్రీకాంత్‌గౌడ్, రమేష్,రాంబాబు తదితరులు

**హైదరాబాద్,జూలై 21,ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 83 సంవత్సరాల నుండి 84 సంవత్సరాల కి అడుగుపెడుతున్న సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంబర్పేట్ లోని తన నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. పార్లమెంటులో మోడీ చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా,ఆర్ఎస్ఎస్,బిజెపిలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న తమ నాయకుడు ఖర్గే అని అన్నారు. తెలంగాణలో కులగనన జరుగుతున్నట్టే అన్ని రాష్ట్రాల్లో జరగాలని రాహుల్ గాంధీ కోరుకుంటున్నారు. బడుగు బలహీన వర్గాల కోసం రాహుల్ గాంధీ ఆలోచిస్తున్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు పిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ లక్ష్మణ్ యాదవ్, పిసిసి సెక్రటరీ శ్రీకాంత్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు గరిగంటి రమేష్, దిడ్డి రాంబాబు, పులి జగన్, యూత్ కాంగ్రెస్ గ్రేటర్ అధ్యక్షుడు మోతా రోహిత్, రామ్మోహన్ రావు గడ్డం శ్రీధర్ గౌడ పాల్గొన్నారు.

## విజయవంతంగా" సైకిల్ ఫర్ఎ కాజ్ "



పోటీల్లో పాల్గొన్న సైకిలిస్టులు

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:**

సామాజిక అభివృద్ధి బాధ్యతపై అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని రాడిసన్ బ్లూ ప్లాజా హైదరాబాద్‌లో "సైకిల్ ఫర్ ఎ కాజ్"ను విజయవంతంగా నిర్వహించింది. రాడిసన్ గ్రూప్ సౌత్ ఆసియా చేపట్టిన ఈ ఈవెంట్‌లో 120 మందికి పైగా పాల్గొన్నారు. రాడిసన్ పీపుల్ ఫౌండేషన్ ద్వారా స్థానిక అభివృద్ధికి, అవగాహనకు మద్దతు ఇవ్వడం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఇందులో హోటల్ సిబ్బంది, అతిథులు, ఇతర సైక్లిస్ట్ లు రైడ్ ఫర్ హోప్ (3 కి.మీ), రైడ్ ఫర్ చేంజ్ (6 కి.మీ), రైడ్ ఫర్ ఇంపాక్ట్ (50 కి.మీ) అనే మూడు విభాగాల్లో పోటీ పడ్డారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.ఈ సందర్భంగా రాడిసన్ బ్లూ జనరల్ మేనేజర్ సందీప్ జోషి మాట్లాడుతూ "ఈ సైక్లోథాన్ కేవలం సైక్లింగ్ మాత్రమే కాదు, సమాజంలో నిజమైన మార్పును తీసుకురావడం. అందరి భాగస్వామ్యం చూసి చాలా సంతోషంగా ఉంది" అని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన నిధులు రాడిసన్ పీపుల్ ఫౌండేషన్‌కు వెళ్తాయి. ఈ నిధులను ఆతిథ్య రంగంలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలకు, రాడిసన్ ఉద్యోగులు, వారి కుటుంబాలకు సహాయం చేయడానికి ఉపయోగిస్తారు. హైదరాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా 60కి పైగా నగరాల్లో ఈ కార్యక్రమం జరుగుతోంది.

## తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ



నందిముస్లాయిగూడలో జరిగిన బోనాల ఉత్సవాలలో పాల్గొన్న కిషన్‌బాగ్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సాయి కిరణ్

**చార్మినార్,జూలై 21 ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగని కిషన్‌బాగ్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సాయి కిరణ్ అన్నారు. పాత బస్తీ బహదూర్‌పుర నియోజకవర్గం కిషన్‌బాగ్ డివిజన్ పరిధిలోని నందిముస్లాయిగూడలో ఆదివారం రాత్రి జరిగిన బోనాలు ఉత్సవాలలో ఆయనపాల్గొన్నారు.అమ్మ వారి కి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎంతో ఐకమత్యం తో పండుగలను జరుపుకుంటున్నారని తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్‌నాయకులు,ఆలయం కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## మారేడ్‌పల్లిలో ఘనంగా పలహార బండి ఊరేగింపు



**అడ్డగుట్ట,జూలై 21 ప్రభాతవార్త:**

బోనాల మహోత్సవాలను పురస్కరించుకొని సికింద్రాబాద్ కంటోన్మెంట్ మారేడ్‌పల్లిలోని శ్రీ మైసమ్మ ఆలయంలో ఆదివారం రాత్రి పలహారం బండి ఊరేగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ నిర్వాహకులు సి.క్రిష్ణ యాదవ్ (గొల్లకిట్టు),తిరుమల్ వంశీల అధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వివిధ రకాల కళా బృందాలతో నిర్వహించిన వేడుకలు పరిసర ప్రాంతాన్నీ మారు మ్రోగాయి. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, రాజ్య సభ సభ్యుడు అనీల్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి, వేణుగోపాల్ చారి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సునీతలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను కాంగ్రెస్ నేత క్రిష్ణ యాదవ్ (గొల్లకిట్టు),వైష్ణవి యాదవ్‌లు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## గుంతలు పూడ్చాడు...చింతలు తీర్చాడు....

**బ్రాహ్మణవాడీ మార్గంలో స్వచ్ఛందంగా గుంతలు పూడ్చిన రోజు వారీ కూలీ శ్రీనివాస్**



బ్రాహ్మణవాడీ మార్గంలో దెబ్బతిన్న రోడ్డును పూడ్చుతున్న కొసిగి శ్రీనివాసులు.

**బేగంపేట జులై 21,ప్రభాతవార్త**

తాను చేసేది రోజు వారి కూలీ పని.రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి అయితేనేం ఆ యువకుడు చేసిన పనికి ప్రతి ఒక్కరూ ఔరా శ్రీనివాస్ అంటూ అభినందిస్తున్నారు. బేగంపేట బ్రాహ్మణవాడీలో ఇటీవల డ్రైనేజీ లైన్ వేసేందుకు రోడ్డు పక్కన తవ్వారు.దానికి తోడు రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్డు మధ్యలో ఉన్న మ్యాన్ హోల్స్ వద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.తవ్విన ప్రాంతంలో రోడ్డు కోతకు గురైంది.దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు గుంతల వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు.ఈ మార్గంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఓ వృద్ధ జంట ఈ గుంతలో పడిపోయారు.వాహనాలు కుదుపులకు గురవుతున్నాయి.ఇది అటుగా పని నుంచి ఇంటికి వెళ్తున్న కూలీ శ్రీనివాస్‌ను కదిలించింది.వెంటనే అతనిలో రోడ్డు పక్కన ఏర్పడ్డ గుంతలు పూడ్చాలన్న ఆలోచన వచ్చింది.ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుంచి పార, తట్టా తీసుకుని వచ్చి రోడ్డుపైన గుంతలు ఏర్పడ్డ ప్రాంతంలో సమీపంలోని మట్టిని తవ్వి ఎత్తి గుంతలను పూడ్చాడు. దీంతో స్థానికులు ఔరా శ్రీనివాస్ అంటూ అభినందించారు.ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు పట్టించుకోకున్నా శ్రీనివాస్ తన బాధ్యతగా తీసుకుని గుంతలను మట్టితో పూడ్చడం అతనిలో మానవత్వానికి నిదర్శనం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా, ఆదోని మండలం గనెకల్ కుప్పగల్లు గ్రామానికి చెందిన కొసిగి నాగిరెడ్డి కుమారుడు శ్రీనివాసులు కొద్ది సంవత్సరాల క్రితం ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి బేగంపేట లో నివాసం ఉంటూ ఉపాధి పనులు చేసుకుంటూ పొట్టపోషించుకుంటున్నాడు.వర్షాలకు రోడ్డు దెబ్బతిని వాహనదారులు కింద పడిపోతుండటాన్ని గమనించి అతను స్వచ్ఛందంగా పార,తట్టా పట్టుకుని వచ్చి కోతకు గురైన రోడ్డు పక్కన మట్టిపోసి గుంతలు పూడ్చి ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారుల చింతలు తీర్చాడు.తన కళ్ల ముందే వృద్ధ దంపతులు వాహనం పై నుంచి కింద పడిపోవడం తనకు బాధ అనిపించి ఇలా గుంతలు పూడ్చినట్లు శ్రీనివాస్ ,ప్రభాత వార్త,కు తెలియజేసాడు.ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా తనకు చేతనైనంత సహాయాన్ని పదిమంది కోసం చేయడంలో తనకు ఆనందంగా ఉందని శ్రీనివాస్ తెలియజేసాడు.శ్రీనివాస్ చేసిన ఈ పనిని స్థానికులు అభినందిస్తున్నారు.

## ఛలో సెక్రటేరియట్‌ను జయప్రదం చేయండి



ఛలో సెక్రటేరియట్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**జీడిమెట్ల, జూలై 21, ప్రభాతవార్త**

సూరారం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ దగ్గర భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఛలో సెక్రటేరియట్ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు ఎం చంద్రకాంత్, బ్యాగరి వెంకటేష్‌లు మాట్లాడుతూ రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను పరిష్కారానికై ఈ నెల 23న ఛలో సెక్రటేరియట్‌ను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. గత ప్రభుత్వం విద్యార్థి, ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు లేకుండా చూస్తామని చెప్పి పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, విద్య రంగానికి 15 నిధులు కేటాయిస్తామని, నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 16 నెలలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు సరికాదని అన్నారు. ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ, ప్రవేట్, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేయడానికి పూనుకుంటుందనీ అన్నారు .ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ, ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని మాట్లాడుతున్న తీరు చేతగాని తనానికి నిదర్శనమన్నారు. ఈ సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తి కావస్తున్న ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికీ మౌలిక సదుపాయాలు పాఠ్యపుస్తకాలు దుస్తులు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరోవైపు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకువస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాలను పిలుస్తున్నాయని అన్నారు. కనీసం నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు లేకుండా రాష్ట్రంలో అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు నడుస్తున్నాయని వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హమని అన్నారు. తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్, ఇతర బకాయిలు, విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ, ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేశారు. యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 23న నిర్వహించే ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయి, శివ ఇతర నాయకులు పాల్గొనారు.

## మచ్చలేని మహానేత విఎస్.అచ్చుతానందన్ : బివి.రాఘవులు

**-ఎమ్‌బీ భవన్‌లో అచ్చుతానందన్ కు నివాళి**



వీఎస్.అచ్చుతానందన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు

**చిక్కడపల్లి, జూలై 21 ప్రభాతవార్త:** దేశ రాజకీయాల్లో మచ్చలేని మహానేత వీఎస్. అచ్చుతానందన్ అని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరోసభ్యులు బీవీ.రాఘవులు చెప్పారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. సోమవారం సాయంత్రం సీపీఎం రాష్ట్ర కార్యాలయంలో అచ్యుతానందన్ చిత్రపటానికి బీవీ.రాఘవులు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సీపీఐ(ఎం) ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన వారిలో ఆయనొకరని గుర్తుచేశారు. ఆ 32 మందిలో చివరన మరణించిన వారు వీఎస్‌నే అన్నారు. జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా సైద్ధాంతిక, ప్రజా పోరాటాల్లో రాజీపడని వ్యక్తి వీఎస్ అని చెప్పారు. కేరళలో కమ్యూనిస్టులతో పాటు అని పార్టీల, సామాజిక తరగతుల వారితోనూ గౌరవింపబడ్డ, మన్ననలు అందుకున్న మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్, పి.ప్రభాకర్, బండారు రవికుమార్, మాజీ ఎంపీ మిడియం బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బాబూరావు, స్కైలాబ్ బాబు, ఆశయ్య, ఉడుత రవీందర్, సీనియర్ నాయకులు రాజారావు, అరిబండి ప్రసాదరావు, వంగూరు రాములు తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**FOR SALE**

★ **3 BHK House** for sale in Gated Community Balapur Hyderabad Only interested buyers contact owner **9676924785**

**(Ro.No.14146)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా చారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**IN THE COURT OF THE HON'BLE 2nd ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALIKAJGIRI DISTRICT, AT : MALKAJGIRI**
**O.S. No. 539 OF 2025**

**1) Sri. Dhavala Sri Vidya** and another ...Plaintiffs

**A N D**

**1) The Tasildar,** Neredmet Mandal.
**2) All Concerned** ...Defendants

To,
**ALL CONCERNED**

Please take notice that the above named Plaintiffs have filed plaint for declaring the plaintiffs 1 to 2 are the only legal heirs of Deceased S.A. Satyavathi and the case is posted on **28-07-2025.** If any body having any objections, they are hereby directed to appear before the above mentioned court on the above said dated at 10.30 A.M. either in person or through any advocate. If failed to appear before the court, the matter will be decided as per Law.

**( By order of the Hon'ble Court )**

Sd/- **M/s. K.Savitha Bai,** ( B.Com.M.A., LLM) Advocates Associates, H. No.18-7-466/1/D, Hanuman Nagar, Uppuguda,,Hyderabad-53.
**Mobile No.9866808032**
Email:savitha.adv8@gmail.com

**PUBLIC NOTICE**
**IN THE COURT OF THE HON'BLE XXIV ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O.S. No. 292 of 2025**

Between:
**1. Mr. Bala Krishna Murthy Iskapalli**
**2. Mrs. Padma Venkatraman**
**3. Mrs. Vani Iskapalli**
**4. Mrs. Gouri Sivudu ...Plaintiffs**

AND

**1. The Tahsildar,** Mandal Revenue Office, Asif Nagar.
**2. HDFC Bank Limited**
**3. ICICI Bank Limited**
**4. ICICI Prudential Mutual Fund**
**5. All concerned ...Defendants**

**NOTICE** is hereby given to the public and all concerned at large that a Suit vide OS No. 292/2025 has been filed before the Hon'ble XXIV Addl Chief Judge, City Civil Court, at: Hyderabad for declaration of Legal Heirs of Late Smt. Iskapalli Subbaratnam in respect of the assets left behind her. Any person(s), or anyone having any claim, right, objection, against the Grant of Declaration of Legal Heirs in respect of the assets of Late Smt. Iskapalli Subbaratnam or any part, in whatsoever manner, are hereby called upon to file their objections to the same before the Hon'ble on **11.08.2025,** failing which the Suit shall be decided in accordance with law.

**Sd/- Bhaskar Raj Kumar. R, Advocate,**
Flat 306, B-3, HIG Sampoornam, KPHB, Hyderabad-500085
**Ph: 91770 88999**

**IN THE COURT OF JUDICATURE OF TELANGANA STATE AT : HYDERABAD**
**A.S. No. 374 of 2019**

Between:
**Artham Kalamma ...Appellant**
And
**A. Venkat Reddy & another ...Respondents**

**NOTICE**

To,
**1. A. Venkat Reddy,** S/o Hanmanth Reddy, Age: 49 yrs, Occ: Business, R/o Plot No.109, Sri Nilayam, Chaitanya Nagar, B.N. Reddy Nagar, Hyderabad.
**2. Artham Omkaram,** S/o Muthyalu, Aged: 63 yrs, Occ: Business, R/o Flat No.505, Radhika Residency, B.N. Reddy Nagar, Hyderabad.
**...Respondents**

Take notice that the above named Appellent filed above said A.S.No.374/2019 against you, for recovery of amount before the Hon'ble court and the said case stands posted on **30th July, 2025 at 10.30 a.m.,** for your appearance failing which the matter will be heard and decided according to law in your absece.

//By order of the Court//

**E. VISHWA PRASAD**
**Advocate**
Shop No.448 & 449, LPT Market, Chintalkunta, L.B. Nagar, Hyderabad-74.

## ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి
### -డిసిపి చైతన్యకుమార్



ఓల్డ్ మలక్ పేట శ్రీ పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డిసిపి చైతన్యకుమార్, అడిషనల్ డీసీపీ శ్రీకాంత్, ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారిలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**మలక్ పేట ,జూలై 21 , ప్రభాతవార్త:** ఉత్సవాలను శాంతి యుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి చైతన్య కుమార్ పేర్కొన్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఓల్డ్ మలక్ పేటలోని శ్రీ పోచమ్మ దేవాలయానికి సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్, అడిషనల్ డిసిపి శ్రీకాంత్, చాదర్ ఘాట్ సిఐ బ్రహ్మ మురళి తదితరులు విచ్చేసి శ్రీ పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పిటి శంకర్ ముదిరాజ్, తులసి సురేష్ కుమార్, కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, ముప్పిడి శ్రీనివాసు, ఉత్సవాల కమిటీ చైర్మన్ చౌకి రవికుమార్ పటేల్ ఆలయ నిర్వాహకులు టిన్నుసింగ్, శ్రీధర్, నరేందర్ ముదిరాజ్, రాజేష్ రేవంత్, ఆలయ పూజారి శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిసిపి చైతన్య కుమార్ , అడిషనల్ డీసీపీ శ్రీకాంత్, సిఐ బ్రహ్మ మురారిలను శాలువాలతో ఆలయ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

### బోనాల ఉత్సవాలు తెలంగాణ సాంస్కృతికి ప్రతీక : శ్రీనివాస్



అమ్మవారి దేవాలయాలను సందర్శించిన సమీర్ వలీయుల్లా, చెకొలేకర్ శ్రీనివాస్, మహేష్ కుమార్, కిషన్ సింగ్ తదితరులు

**మలక్ పేట ,జూలై 21, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గా బోనాల ఉత్సవాలు నిలుస్తాయని గ్రేటర్ కాంగ్రెస్ అధ్యక్షుడు సమీర్ వలియుల్లా, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెకొలేకర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని మలక్ పేట్ నియోజకవర్గం పరిధిలోని పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల పండుగ రాష్ట్ర ప్రజలకు ఎంతో గొప్ప పండుగ అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషన్ సింగ్, నాయకులు మహేష్ కుమార్, రాహుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### విజయదుర్గ కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**నేరెడ్‌మెట్, జూలై 21:ప్రభాతవార్త :** ప్రసిద్ధ సంఘ సేవకులు గడ్డమీది సాయికిరణ్ గౌడ్ సోమవారం సఫిల్గుడా ప్రాంతంలోని శ్రీ శ్రీ విజయ దుర్గ కట్ట మైసమ్మ దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.ఆలయ కమిటీ తరపున సభ్యులు ఆయనను ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. పూజారులు పంతులు సాయికిరణ్ గౌడ్ గకి శాలువ కప్పి, పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. ఆలయ పరిసరాలు పూలతోరణాలతో, విద్యుద్దీపాలతో అద్భుతంగా అలంకరించబడిన దృశ్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొని స్వామివారికి సేవలందించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

### హైడ్రా టీంలను అప్రమత్తం చేసిన కార్పొరేటర్ శ్రవణ్



**నేరేడ్‌మెట్, జూలై 21 (ప్రభాతవార్త):** వర్షం ముప్పుతో మల్కాజ్గిరి డివిజన్‌లో జాగ్రత్త చర్యలు తీసుకుంటూ కార్పొరేటర్ శ్రవణ్ సోమవారం హైడ్రా టీంలను అప్రమత్తం చేశారు.వర్షానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రముఖ ప్రాంతాల్లో హైడ్రా సిబ్బందిని ఏర్పాటు చేసి, నీటి నిలువుదల, రోడ్డుపై మురుగునీటి ప్రవాహాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నాం. అవసరమైతే వెంటనే స్పందించేలా టీంల ను సిద్ధంగా ఉంచాం" అని తెలిపారు.అధికారులతో కలిసి స్థానిక సమస్యలపై సమీక్ష నిర్వహించి తక్షణ చర్యల్ని అమలుపరిచారు. ప్రజలు ఎలాంటి అపఘాత స్థితులను ఎదుర్కొనకుండా ఉండేందుకు ప్రతి చర్య తీసుకుంటామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.

### ప్రణాళికా బద్దంగా సమస్యల పరిష్కారం : కార్పొరేటర్



సిసి రోడ్లను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, జూలై 21 ప్రభాతవార్త:** లింగోజిగూడ డివిజన్ ధర్మపురి కాలనీలో రూ.15లక్షల వ్యయంతో పూర్తి చేసిన సిసి రోడ్లను కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి కాలనీలో రోడ్లు, వరదనీటి సమస్యను పూర్తిగా పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జి.ఎస్. రాజు, పివిఎన్ మూర్తి, ఎన్.సూర్యనారాయణ, శంకర్, స్వర్ణలత, సురేష్, జగన్ మోహన్‌రెడ్డి, శివ, నాగరాజు, సురేష్ చారి, నాయకులు ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుగ్గారపు వరుణ్‌గుప్తా, లింగాల కిషోర్‌గౌడ్ తదితరులు.

# మహేశ్వరం నియోజకవర్గంలో ఘనంగా బోనాలు, ఘటాల ఊరేగింపు



లెనిన్‌నగర్ కట్ట మైసమ్మ బోనాలకు హాజరైన సబితా ఇంద్రారెడ్డి



మీర్‌పేట్ ఓల్డ్ విలేజ్ ఊరేగింపులో తీగలను సన్మానిస్తున్న గ్రామస్తులు



అల్మాస్‌గూడ కాలనీల బోనాలకు హాజరైన పారిజాత



పోతరాజులను సన్మానించిన ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, మాదరి శ్రీనివాస్

**సరూర్‌నగర్, జూలై 21 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలంలో బోనాలు, ఘటాల ఊరేగింపు, అమ్మవారి ఫలహారపు బండ్ల ఊరేగింపులు ఘనంగా జరిగాయి. తెలంగాణ ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో కనుల పండువగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. మహిళల సామూహిక బోనాల ఊరేగింపు, పోతరాజుల సందడి, అట్టహాసంగా ఘటాలు, ఫలహారపు బండ్ల ఊరేగింపు, గ్రామ దేవతల ఆలయాల వద్ద భక్తుల రద్దీతో గ్రామాలు కోలాహలంగా మారాయి.

**లెనిన్‌నగర్ కట్ట మైసమ్మను దర్శించుకున్న సబితమ్మ**

బోనాల పండుగ సందర్భంగా మాజీ మంత్రి, స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి మీర్‌పేట్ లెనిన్‌నగర్ తాళ్ల చెరువు కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ జఠావత్ శ్రీనివాస్ నాయక్, దిండు భూపేష్‌గౌడ్, అర్కల కామేష్‌రెడ్డి, జమాల్‌పూర్ సునీత బాలరాజ్, ఆర్.మోహన్ నాయక్, ఎ.శ్రీరాం పాల్గొన్నారు.

**స్వగ్రామంలో తీగల కృష్ణారెడ్డి పూజలు**

నియోజకవర్గంలోని తన స్వగ్రామం మీర్‌పేట్ నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ గ్రామ దేవతలకు మాజీ ఎమ్మెల్యే, నగర మాజీ మేయర్, మాజీ హుడా ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు చేసి పాత గ్రామంలో జరిగిన ఘటాలు, ఫలహారం బండ్ల ఊరేగింపుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక గౌడ పెద్దలు పల్లె శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తీగలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్, మాజీ ఉప సర్పంచ్ పల్లె జంగయ్యగౌడ్, మాజీ కార్పొరేటర్ ఉయ్యాల నవీన్‌గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

**అల్మాస్‌గూడ కాలనీల బోనాల్లో పారిజాత**

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ 5, 26 డివిజన్లలోని కాలనీల్లో జరిగిన బోనాల ఉత్సవాలకు మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై అమ్మవారి ఆలయాల్లో పూజలు చేశారు. అనంతరం పోతరాజుల విన్యాసాల నడుమ జరిగిన ఘటాలు, ఫలహారం బండ్ల ఊరేగింపుల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, ఎదుళ్ల ప్రతాప్‌రెడ్డి, వినోద్ నాయక్, రాంరెడ్డి, శర్మ, మధుసూదన్‌రెడ్డి, చవాన్ నాయక్, మల్లేష్, రమేష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బాలాపూర్ చౌరస్తాలో అట్టహాసంగా ఘటాలు, తొట్టెల ఊరేగింపు**

మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని 36వ డివిజన్ బాలాపూర్ క్రాస్ రోడ్స్ సమీపంలోని కాలనీల్లో బోనాల ఉత్సవాల్లో భాగంగా పోతరాజుల సందడి నడుమ ఘటాలు, ఫలహారం బండ్ల ఊరేగింపులు కనుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, మాదరి శ్రీనివాస్ తదితరులు ప్రత్యేక పూలు చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, నవీన్‌కుమార్, రాజేష్‌రెడ్డి, వినోద్‌కుమార్, జానయ్య, మూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 24వ తేదీన దిల్‌షుక్‌నగర్ ఆర్టీసీ డిపో నుంచి పుణ్యక్షేత్రాలకు బస్సు సౌకర్యం
### - డిపో మేనేజర్ సమత

**మలక్ పేట ,జూలై 21, ప్రభాతవార్త:** దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో నుంచి ఈ నెల 24వ తేదీన విహారయాత్ర, పుణ్యక్షేత్రాలు సందర్శన కోసం బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సమత ఓ ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుణ్యక్షేత్రాలకు, విహార యాత్రలకు దిల్ షుక్ నగర్ డిపో నుండి ప్రయాణికుల కోసం ఇప్పటివరకు ఐదు విహారయాత్రలను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని వివరించారు ఈ యాత్రలను విజయవంతం చేసేందుకు సహకరించి, జయప్రదం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో నుంచి ఆరోవ విహారయాత్ర ట్రిప్ కూడా విజయవంతం చేయుటకు అందరి సహకారం ఉండాలని పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ సిటీ డిపో నుండి ఇంకొక విహారయాత్ర ట్రిప్పు వెళ్లుటకు బస్సును ఏర్పాటు ను చేయడం జరిగిందని ,బుకింగ్ లను కూడా మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈనెల 24వ తేదీ గురువారం రోజున యాత్ర ను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. దిల్ షుక్ నగర్ సిటీ డిపో నుండీ ఉదయం 04:00 గంటలకు బయలుదేరి రాత్రి 08:00 గంటల వరకు ఒకే రోజులో రేంచింత ల సిద్ది వినాయక గుడి , బీదర్ జల నరసింహా స్వామి ఆలయం , గంగాపూర్ దత్తాత్రేయ టెంపుల్ లను దర్శించుకుని రావడం కోసం బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. టికెట్ చార్జీలు చార్జీలు పెద్దలకు రూ.1400/ పిల్లలకు రూ 700/ మాత్రమేనని చెప్పారు. 40 మంది కెపాసిటీ గల మెట్రో డీలక్స్ బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. టికెట్లను అడ్వాన్స్ బుకింగ్ కూడా చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశమును కాలనీవాసులకు,స్కూల్ విద్యార్థులకు మరియు కాలేజీ విద్యార్థులు కూడా విహారయాత్రకు వెళ్లుటకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల వారు దిల్ షుక్ నగర్ సిటీ డిపో యొక్క ఫోన్ నెంబర్ లలో బుచ్చిరెడ్డి 7989928321, ఎం ఎస్ రెడ్డి దీది 9063102132 సంప్రదించాలని పేర్కొన్నారు. బుకింగ్ లు ప్రారంభం అయ్యాయని, కావున బుకింగ్ చేసుకోవాలని కోరారు.

# భక్తిశ్రద్ధలతో శాకంబరి సేవ



కూరగాయల అలంకరణలో ప్రత్యాంగిరా అమ్మవారు

**ఎల్.బి.నగర్, జూలై 21 ప్రభాతవార్త:** ఆర్కేపురంలోని కుర్తాళ పీఠం ఆదిపరాశక్తి శ్రీప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో దేవతలకు, ఆలయ ప్రాంగణమంతా వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో అలంకరణ సేవ కార్యక్రమం నిర్వహించారు. శాఖంబరి అలంకరణతో ఉన్న అమ్మవారిని వేలాది భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు శ్రీలలిత, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం, హోమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ పీఠాధిపతులు జగద్గురువులు శ్రీసిద్దేశ్వరానందభారతిమహాస్వామి వారి దివ్య ఆశీస్సులతో ఉత్తర పీఠాధిపతులు జగద్గురువులు శ్రీదత్తేశ్వరానందభారతి మహాస్వామివారి ఆశీస్సులతో మందిరములో అన్ని సేవలు వైభవంగా జరుగుతున్నాయన్నారు. శ్రావణమాసంలో అమ్మవారికి లక్ష గాజుల పూజ సేవ జరుగుతుందన్నారు. అతి శక్తిమంతమైన, మహిమాన్విత మైన వారాహి ప్రత్యంగిరా హోమాలకు భారతదేశంలో ప్రసిద్ధి చెందిన క్షేత్రం అని, ప్రతినిత్యం దేశం నలుమూలల నుండి భక్తులు వచ్చి హోమాలు చేసి అమ్మవారి మహిమతో సత్ఫలితాలను పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఠల్‌శర్మ, సువర్ణలత, అరుణ, హేమంత్, విశ్వనాథ్,, సాయి, నిఖిల్, కృష్ణ, రామకృష్ణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిడిని ఆవిష్కరించిన మాజీ మంత్రి కెటిఆర్



సీడీని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి కేటీఆర్

**నాచారం, జూలై 21 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి రూపొందించిన పాటల సిడి ని నంది నగర్‌లో ని కేటీఆర్ నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి కేటీఆర్ చేతుల మీదుగా పాటల సిడిని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, రావుల చంద్రశేఖర్ రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దేవాలయం కమిటీ అధ్యక్షులు జూకంటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కాటేపల్లి రాజేశ్వరరావు, కోశాధికారి జంగం గౌడ్, విష్ణు తదితరులు



మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి, నాయకులు మండల రాధాకృష్ణ యాదవ్, కార్పొరేటర్లు టిఆర్ఎస్ నాయకులు

## సామాజిక న్యాయం సమానత్వం కోసం పోరాడేదే ఎర్ర జెండా
### రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**తుర్కయంజాల్, జులై 21( ప్రభాతవార్త ) :** అసమానతలు లేని సమాజం కోసం పుట్టినదే ఎర్రజెండా అని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ రెండో మహాసభ సాగర్ రోడ్డు అరుణ కన్వెన్షన్ హాల్లో కాటంరాజు గౌడ్, ఆధ్వర్యంలో జరిగింది. ఈ మహాసభకు జిల్లా కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల సమస్యల పైన ఎర్ర జెండా నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ స్టేట్ కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు ,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య,సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య, పానుగంటి పర్వతాలు, కావలి నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు నీలమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పాలకూర శివకుమార్ గౌడ్, అనురాధ, విజయ, శివ ప్రసాద్, బాలయ్య, మూలుగు నరసింహ, రాజు నాయక్, బొబ్బూరి కృష్ణయ్య, శివ ప్రసాద్, నాగేశ్వర్, దేవా నాయక్ శ్రీనివాస్ గౌడ్, శివ, భాస్కర్, సుందరమ్మ నీల తదితరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ సిపిఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు నూతన కార్యదర్శిగా అనంతుల కాటంరాజు గౌడ్, కార్యవర్గ సభ్యులుగా,పి శివకుమార్ గౌడ్,ఈదులకంటి అనురాధ, వట్టి విజయ, శ్రీకాంత్,నాగేశ్వర్,బి. కృష్ణయ్య,పి. శివ, శివ ప్రసాద్, మందితో కార్యవర్గం, మందితో కౌన్సిల్ ఎన్నుకోవడం జరిగింది.

## అరుణాచల పుణ్యక్షేత్ర దర్శనానికి ప్రత్యేక బస్సు సౌకర్యం : డిపో మేనేజర్ కవిత

**బోడుప్పల్ , జులై 21 ప్రభాతవార్త ;** విజ్ఞాన విహార యాత్రలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నందున భక్తులు వినియోగించుకోవాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో సోమవారం ఆమె మాట్లాడుతూ .. అరుణాచల పుణ్యక్షేత్ర దర్శనానికి ఈ నెల 25న సాయంత్రం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. జూలై 25 శుక్రవారం సాయంత్రం చెంగిచెర్ల నుండి ఉప్పల్ బస్టాండ్, ఉప్పల్ చౌరస్తా, నాగోల్ చౌరస్తా, ఎల్బీనగర్, అరాంఘర్ మీదుగా కానిపాకం విఘ్నేశ్వర స్వామి దర్శనం, అనంతరం వెల్లూరు గోల్డెన్ టెంపుల్ అమ్మవారి దర్శనం, అనంతరం అరుణాచల శివ దర్శనం ఉంటుందని డిపో మేనేజర్ తెలిపారు. ఈ నెల 27 ఆదివారం సాయంత్రం అరుణాచలం నుండి బయలుదేరి సోమవారం ఉదయం తిరిగి చేరుకుంటుందని ఆమే పేర్కొన్నారు. ఈ ప్రయాణానికి గాను పెద్దలకు రూ.3900, పిల్లలకు రూ.3300 రవాణా చార్జీ ఉంటుందని ఆమె తెలిపారు. ఆర్టీసీ సంస్థ కల్పిస్తున్న ప్రత్యేక దర్శనసౌకర్యాన్ని భక్తులు వినియోగించుకోవాలని కోరారు. ఆన్లైన్ ద్వారా గాని, చెంగిచెర్ల డిపోలో గాని టికెట్లను బుక్ చేసుకోవచ్చని ఆమె చెప్పారు. 35 మంది గ్రూపుగా ఉన్నట్లయితే మీ ఇంటి వద్దకే బస్ సౌకర్యము కల్పిస్తామని ఆమె తెలిపారు. సంస్థ కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని దైవదర్శనం చేసుకుని తరించాలని ఆమె కోరారు. వివరాలకు డ బ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ టీజీఎస్ఆర్టీసీ డాట్ ఇన్ వెబ్ సైట్ ద్వారా గాని, డిపో మేనేజర్ ఫోన్ 78930 88433, అసిస్టెంట్ మేనేజర్ 9063413318 నెంబర్లను సంప్రదించి బుక్ చేసుకోవాలని ఆమె కోరారు.

## విష్ణునగర్‌లో ఘనంగా బోనాల పండుగ



పూజలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎసిపి అనుముల శ్రీనివాస్

**సైదాబాద్, జూలై 21 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ విష్ణునగర్ నల్ల పోచమ్మ దేవాలయంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించారు. దేవాలయానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త కడారి బిక్షపతి యాదవ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ యాదవ్, రవి కుమార్, రోహిత్, హరీష్, బస్వా, ప్రకాష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఫలహార బండి, ఘటం ఊరేగింపు



ఊరేగింపులో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, జూలై 21 ప్రభాతవార్త:** సైదాబాద్‌లో అమ్మవారి ఫలహార బండి, ఘటం ఊరేగింపును బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివిధ వేషధారణలతో, అమ్మవారి అవతారాలతో, డప్పు చప్పుళ్లతో, డోలు వాయిద్యాలతో ఫలహార బండి, ఘటం ఊరేగింపును కన్నుల పండువగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బిజెపి నాయకురాలు మాధవిలత, రాంనగర్ కార్పొరేటర్ రవిచారి, బిజెపి నాయకులు చీకోటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌హిల్స్‌కాలనీ అధ్యక్షుడిగా పాశం సురేందర్‌రెడ్డి



కమిటీ సభ్యులను సన్మానించిన దృశ్యం

**ఎల్.బి.నగర్, జూలై 21 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీ రెసిడెన్షియల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పాశం సురేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పల్లె దయాకర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌లుగా ముప్పిడి లింగస్వామిగౌడ్, వేణుగోపాల్‌గుప్తా, జనరల్‌సెక్రెటరీగా కే. సతీష్‌గౌడ్, జాయింట్‌సెక్రెటరీగా ఎస్.సాయిబాబా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే.జంగారెడ్డి, కల్చరల్ సెక్రటరీగా జె.వాసుదేవ్, ట్రెజరర్‌గా మ్యాడమ్ మదన్‌మోహన్‌గుప్తాలు నియామకం అయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పాశం సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి సమిష్టి కృషి చేస్తామన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

**సైదాబాద్, జూలై 21 ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988..89 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం లింగోజిగూడ డివిజన్‌లోని ఎన్ విలేజ్ కన్వెన్షన్‌లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా తిరిగి కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆట పాటలతో ఆనందంగా గడిపారు. పేద విద్యార్థులకు చేయూతనివ్వాలని ఈ సందర్భంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో బికుమాండ్ల పరమేశ్వర్, ఎలకుర్తి మల్లేష్, వీరబొమ్మ రామ్మోహన్, క్రాంతి కుమార్, ఆలంపల్లి శ్రీనివాసులు, కాసం శ్రీను, క్రాంతి కుమార్, మన్సూర్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

### సిఐ, ఎస్ఐలను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



సిఐ సైదిరెడ్డి, ఎస్ఐ మారయ్యలను సన్మానిస్తున్న రాజ్‌కుమార్‌రెడ్డి

**సైదాబాద్, జూలై 21 ప్రభాతవార్త:** సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే చంపాపేట డివిజన్ ప్రాంతంలో సెక్టార్ ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మారయ్యను ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డిని చంపాపేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ముదుపు రాజ్ కుమార్‌రెడ్డి సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర్, చేగోని మల్లేష్‌గౌడ్, బొంబాయి యాదయ్య, బండారి సత్తిరెడ్డి, గోగు శేఖర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గౌరిదేవి రాజు, అశోక్‌గౌడ్, అఫ్రోజ్ ఖాన్ పాల్గొన్నారు.

## ఉమెన్స్ సైక్లింగ్ సిటీ డిస్టిక్ లీగ్ పోటీలను ప్రారంభించిన ఉప్పల

**ఎల్.బి.నగర్, జూలై 21 ప్రభాతవార్త:** నాగోల్ డివిజన్ బండ్లగూడలోని రీజనల్ ఆఫీస్ సెంట్రల్ వాటర్‌బోర్డ్‌లో టర్వీస్ మాక్స్వెల్ ఆధ్వర్యంలో జరిగిన అస్మిత ఉమెన్స్ సైక్లింగ్ సిటీ డిస్టిక్ లీగ్ పోటీలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంట్‌లు మరెన్నో నిర్వహించాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అన్ని విధాలా అండగా వుంటుందన్నారు. క్రీడాకారులకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగోల్ ఇన్స్పెక్టర్ సురేష్‌నాయక్, ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కోశాధికారి హర్ష , శ్రీకాంత్ మన్నేర్, లారినే, శ్రీనివాస్, సంజీవ్‌రెడ్డి, శ్రీనివాస్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## చెంగిచెర్లలో రూ.50 లక్షలతో డ్రైనేజ్ పనులు ప్రారంభం



చెంగిచెర్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న కుర్రి శివశంకర్, ప్రివిలేజ్ ఎస్టేట్ కాలనీవాసులు

**బోడుప్పల్, జులై 21 ప్రభావితవార్త ;** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల డివిజన్ పరిధిలోని ప్రివిలేజ్ ఎస్టేట్స్ కాలనీలో నెంబర్ 1 నుండి రోడ్ నెంబర్ 5 వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను 1వ డివిజన్ ఇంచార్జి కుర్రి శివ శంకర్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జయేందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు రాజయ్య, కాలనీ వాసులు వేణుగోపాల్, రాకేష్,గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, సోమేశ్, రామకృష్ణారెడ్డి, శివ, ఉపేందర్ రెడ్డి, పాల్గొన్నారు.



కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం నర్సింహ, బర్మ వారి చంద్రయ్య, జోగు ఐలయ్య, నర్సింహ, చిన్నం కృష్ణ, మంగ నర్సింహ, చిన్నం మల్లేష్, నానవాల జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.



నేరంలో అమ్మవారికి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న నిర్వహించిన మలక్పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ అక్బర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం సురేందర్ రెడ్డి, మారుతి మందిర్ ఛైర్మన్ చిట్టెం కిరణ్ కుమార్, ధర్మేందర్, శ్రీను తదితరులు (మలక్ పేట , ప్రభాతవార్త)